క్లుప్తంగా

స్వచ్ఛభారత్ ఎమ్మార్సీగా లక్ష్మణరావు



సాయికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లక్ష్మణరావు

రణస్థలం: స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్(ఎం.ఆర్.సీ)గా ఎండ లక్ష్మణరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాంలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మంనాయుడు, నాయకులు మహంతి సత్యనారాయణ ఉన్నారు.

ఉపాధ్యాయునికి సత్కారం



అవార్డు గ్రహీతను అభినందిస్తున్న ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం కల్చరల్: సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షుడు, ఉపాధ్యాయుడు, రాష్ట్ర స్థాయి గురుబ్రహ్మ అవార్డు పొందిన భోగిల ఉమామహేశ్వరరావును వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సత్కరించారు. ఈ అవార్డు హైదరాబాదుకు చెందిన వల్లూరి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రదానం చేశారు. ఉమామహేశ్వరరావును లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నటుకుల మోహన్, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, డాక్టర్ నిక్కు అప్పన్న అభినందించారు.

ఇంజినీరింగ్‌పై అవగాహన అవసరం

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంజినీరింగ్ విద్యపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సి.వి.రమణమూర్తినాయుడు అన్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం క్లాస్ వర్కును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియెట్ పూర్తిచేసిన విద్యార్థులు ఇంజినీరింగ్‌లో చేరారని, ఇప్పటి వరకు విద్యార్థులు చదివిన విద్యకు, ఇంజినీరింగ్ విద్యకు తేడా ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి కరికులమ్ విధానం, తాము ఎంచుకున్న బ్రాంచ్‌పై పట్టుసాధించి ముందుకు సాగాలన్నారు. థియరీ, ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు బీవీఎస్ఎన్ మూర్తి, బుడుమూరు రాజా, ప్రిన్సిపాళ్లు, విభాగఅధిపతులు నాగోజీ, బాలభాస్కరరావు, రమణయ్య, తిరుమలరావు ఉన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్, ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషిచేయాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా, అంగన్‌వాడీ కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వంటి భవనాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. బిల్లులు సైతం నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లకు చెల్లించాలని సూచించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పంచాయతీరాజ్ జేఈ సూర్యచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దివ్య పాల్గొన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



సునీతకు పింఛను అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్

శ్రీకాకుళం పాత బస్టాండ్: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న కిల్లి సునీతకు ఈ నెల పింఛన్ రూ.10 వేలను చాపురం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కూన రాజశేఖర్ సోమవారం అందజేశారు. తన స్వంత ఖర్చులతో విశాఖపట్నం వెళ్లి పింఛను అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సచివాలయం సిబ్బంది అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మెరుగుపడిన ప్రజల జీవనప్రమాణాలు
- గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కుల, మత, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల జీవనప్రమాణాలు పెరిగేలా చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 25వ డివిజన్‌లో గల తుమ్మావీధి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించారు. ఆయన దృష్టికి వచ్చిన సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపామన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఇప్పటివరకు 75 సచివాలయాల్లో పూర్తి చేసుకున్నామన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మన ప్రభుత్వం నిలిచిందన్నారు. ఆహారం దగ్గర నుంచి ఆరోగ్యం వరకు ప్రభుత్వమే తోడుగా ఉందన్నారు. 9 నెలలు ఉచితంగా సరకులు అందించామని, వలంటీర్లు సైనికుల్లా పని చేశారన్నారు. కరోనా తరువాత కూడా అదే పంథాలో వలంటీర్లు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. సొంత ఇళ్లు లేని వారికి, వారి కలలను నెరవేర్చేందుకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రభుత్వ పరిధిలో స్థలం లేకుంటే ఐదు వందల కోట్ల రూపాయలు వెచ్చించి 12,000 మందికి ఇళ్ల పట్టాలు అందించామన్నారు. ఏ రోజైనా టీడీపీ ఇటువంటి ఆలోచన చేసిందా? అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు ఎవరైనా ఒక్క సెంటు భూమి మీ కోసం కొని ఇచ్చారా అని ప్రశ్నించారు. పేదల కోసం గతంలో నేను కొన్న భూమిలో నగరం నడిబొడ్డున ఎనభై అడుగుల రహదారిలో ఎన్టీఆర్ భవన్ పేరిట టీడీపీ కార్యాలయం కట్టుకున్నారన్నారు. ఈ నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నా తాము ప్రజలకు ఏం మేలు చేశాం, ఏం అభివద్ధి చేశాం అన్నవి చెప్పగలమన్నారు. టీడీపీ 14 ఏళ్ల పాలనలో ఏయే మంచి పనులు చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ధరల విషయానికొస్తే ఇవాళ నిత్యావసర ధరలు దేశం మొత్తం మీద ఒకేలా ఉన్నాయన్నారు. కరెంట్ ఛార్జీలు కూడా అంతే, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయన్నారు. వీటి గురించి మీరు పక్క రాష్ట్రాలలో కూడా వాకబు చేయండి, అప్పుడు వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఇక తుమ్మా వీధిలో ఉండే మిగులు పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎం.వి.పద్మావతి, పైడిశెట్టి జయంతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా అలివేలు మంగమ్మ, డాక్టర్ ధానేటి శ్రీధర్, డాక్టర్ పైడి మహేశ్వరరావు, బలగ పండరి, ఎన్ని ధనుంజయరావు, రుప్ప శేషగిరి, మండవిల్లి రవి, అంధవరపు సంతోష్, తోట తారక్, వి.నాగరాజు, టంకాల బాలకష్ణ, ఎండ రమేష్, అప్పన్న స్వామి, వై.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల పాత్ర కీలకం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- 'కార్యకర్తలతో కిరణ్' కార్యక్రమానికి శ్రీకారం



నారువ గ్రామ సచివాలయం వద్ద కార్యకర్తలతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయంలో కార్యకర్తల పాత్ర కీలకమని ఎచ్చెర్ల గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పార్టీకి వెన్నెముకలా పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా నిలిచేందుకు 'కార్యకర్తలతో కిరణ్' అనే నూతన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వెల్లడించారు. నారువ గ్రామ సచివాలయంలో నారువ, మెంటాడ పంచాయతీల గ్రామ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలతో ముఖాముఖీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయంలో కార్యకర్త కష్టమే ప్రధానమైనదన్నారు. ఒక్కో కార్యకర్త సైనికుడులా పనిచేశారని గుర్తు చేశారు. పచ్చ నాయకుల కుట్రలను తిప్పికొట్టడంలో సోషల్ మీడియా కార్యకర్తలు బాగా పనిచేశారన్నారు. అదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో కూడా పని చేసి పార్టీ విజయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఒక్కో కార్యకర్తను పేరుపేరునా పిలిచి.. ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకున్నారు. గ్రామాభివృద్ధిలో భాగమైన సీసీ రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలు, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కార్యకర్తలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనుల్లో కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామ సచివాలయం ద్వారా ఎటువంటి పనులు జరిగిన కార్యకర్తలకు తెలియజేసేలా చూస్తానన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశించారు. నారువ సర్పంచ్ కాటుకుని దేవి, గ్రామ నాయకులు ఆర్.ఎస్.రెడ్డి, లంకలపల్లి రామారావు, పాల రాము, ఆళ్ల అసిరయ్య, ఆళ్ల క్రిష్ణ, లంకలపల్లి శంకర్, కైలాస్‌రావు, ముక్కు తాతారావు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్ దృష్టికి ఎచ్చెర్ల నియోజకవర్గ సమస్యలు



కలెక్టర్‌తో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి పలు ముఖ్యమైన సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్, జేసీ ఎం.నవీన్ దృష్టికి ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. మడ్డువలస కాలువలో రాళ్లు ఉండడంతో సాగునీరు నెమ్మదిగా వస్తుందని.. వాటిని బ్లాస్ట్ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే లావేరు మండలంలో అప్పాపురం, లావేరు పంచాయతీలకు సంబంధించి జగనన్న కాలనీలకు స్థలం కేటాయించాలని, అదే మండలంలోని చిన్న మురపాక, చిన రొంపివలస, గుర్రాలపాలెం గ్రామాలను ప్రత్యేక రెవెన్యూ విలేజీలుగా ఏర్పాటు చేయాలని, ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం పంచాయతీలోని జగనన్న కాలనీలో అర్హులకు ఇళ్లు కేటాయించి, అనర్హులను తొలగించాలని, జి.సిగడాం మండలానికి తోటపల్లి కాలువ సాగునీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్, జేసీ స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, లావేరు, రణస్థలం మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు రొక్కం బాలక్రిష్ణ, మీసాల శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు ఉన్నారు.

వరం ఆశయాలను కొనసాగిస్తాం



వరం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్మన్, వ్యాపారవేత్త అంధవరపు వరహా నర్సింహం (వరం) ఆశయాలు కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు అన్నారు. గుజరాతిపేటలోని అంధవరపు వరహా నర్సింహం ఉన్నత పాఠశాల ఆవరణలో వరం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. వరం రెసిడెన్సీలో జరిగిన కార్యక్రమంలో వాహన మెకానిక్‌లకు గురజాడ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు జీవీ స్వామినాయుడు చేతుల మీదుగా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, కుమారులు ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: అజ్జరాం గ్రామంలో జీజీఎం నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ ఎం.చిరంజీవి సోమవారం ప్రారంభించారు. సకాలంలో పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ శ్రవంతి, ఎంపీటీసీ సభ్యుడు బోర గోవిందరెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేస్తున్న సీతామహలక్ష్మి

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని కృష్ణా పార్క్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. పుణ్యపువీధి 1, 2 రాచకట్ల వీధి, సున్నపువీధి అంగన్‌వాడీ కేంద్రాలలో సెక్టార్ పర్యవేక్షకురాలు పి.సీతామహలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతామహలక్ష్మి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో మన ఇంటి వద్దే పోషకాహారాలు ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వీధుల్లో రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు సంధ్యారాణి, ఉమారాణి, పైడిరాజు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

జనరేటర్ తరలింపు



ప్రొక్లెయిన్ సహాయంతో జనరేటర్‌కు తాడుకడుతున్న మున్సిపల్ సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నగర పరిధి దత్తాత్రయ కోవెలకు వెళ్లే కొత్త బ్రిడ్జి రోడ్డుపై వారం రోజులుగా టైర్ పంక్చర్ అయిన ఒక జనరేటర్ పడి ఉండడాన్ని సోమవారం సాక్షిలో 'బ్రిడ్జిపైనే వదిలేశారు' అన్న వార్తకు నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. నగరపాలక సిబ్బంది వచ్చి రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న జనరేటర్‌ను ప్రొక్లెయిన్‌తో సోమవారం సాయంత్రం ట్రాక్టర్‌పైకి ఎక్కించి కార్యాలయానికి తరలించారు. దీంతో బ్రిడ్జిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి ఇంటర్వ్యూలు నేడు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, హిందీ, కెమిస్ట్రీ పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్ర సోమవారం తెలిపారు. కళాశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని, అన్ని విద్యార్హతలను తెలిపే సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు, ఏపీసెట్, నెట్, పీహెచ్‌డీ కలిగినవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. మహిళా అభ్యర్థులకు టీచింగ్‌లో అనుభవం ఉంటే ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కె.వి.వి ప్రసాద్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని కోరుతూ నవంబర్ 26 నుంచి 28 తేదీల్లో రాష్ట్ర రాజధానుల్లో పెద్ద ఎత్తున రైతులతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ అన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు చట్టాలను రద్దు చేస్తామని, విద్యు సంస్కరణ బిల్లును నిలుపదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ మాట ఇచ్చినప్పటికీ.. నేటికీ హామీలు నెరవేర్చలేదన్నారు. దీంతో గత నెల 24న ఢిల్లీలో జరిగిన కిసాన్ సంయుక్త మోర్ (ఎస్‌కెఎమ్) పిలుపులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక చర్యలపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారన్నారు. లక్కింపూర్ ఖేరీలో ఘటనకు కారణమైన కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి అజయ్ ఇస్తాను భర్తరఫ్ చేయాలని కోరుతూ అక్టోబర్ 3న బ్లాక్ డే, నవంబరు 26 నుంచి 28 వరకు రాష్ట్ర రాజధానుల్లో గల గవర్నర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో డిసెంబర్, జనవరి నెలల్లో భారీ ప్రదర్శన సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుడితి అప్పలనాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

ఎచ్చెర్ల క్యాంపస్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సిద్ధం కావాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. బుడగుట్లపాలెం, అజ్జరాం గ్రామాల్లో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేసిందన్నారు. అలాగే ప్రభుత్వ భవనాల నిర్మాణం, అభివృద్ధి పనులను గ్రామాల్లో చేపట్టిందని..ఈ విషయాన్ని ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాంబాబు, నాయకులు చిన్నారెడ్డి, బోర సాయిరాంరెడ్డి ఉన్నారు.

నూతన పింఛన్ల అందజేత



పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల మొత్తాన్ని దశలవారీగా పెంచుకుంటూ ప్రస్తుతం రూ. 2,750 అందజేస్తున్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జనవరి నాటికి రూ. మూడు వేలు ఇస్తారన్నారు. నారువ గ్రామ సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ సర్పంచ్ కాటకుని దేవి, నారువ, మెంటాడ నాయకులు ఆర్ఎస్ రెడ్డి, లంకలపల్లి రామారావు, పాల రాము ఉన్నారు.

అసత్య ప్రచారం నమ్మవద్దు


- వాంబే, రాజీవ్, ఇందిరమ్మ కాలనీలు స్వాధీనం చేసుకుంటారని పుకార్లు..
- ఇది ప్రతిపక్ష పార్టీల పనే అని పలువురి ఆరోపణ..



వాంబే కాలనీ

శ్రీకాకుళం: కొంతమంది కావాలనే ప్రభుత్వ పెద్దలు, అధికారులపై అసత్య ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగానే జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న వాంబే, రాజీవ్, ఇందిరమ్మ కాలనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్న ప్రచారం గత కొన్ని రోజులుగా జరుగుతోంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆయా కాలనీల్లో ఇళ్లను పట్టణంలోని పేదలకు అప్పట్లో అందజేశారు. కాలనీలను కూలగొట్టి ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు కడతారని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, కాలనీల్లో నివాసం ఉంటున్నవారికి పట్టణానికి సుదూరంలో ఉన్న ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తుందని కొందరు పనికట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులే కావాలని ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అర్థం అవుతుంది. కలెక్టర్ కార్యాలయంలో ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలకు శాశ్వత కార్యాలయాలున్నాయి. వారి పరిపాలన చేసుకునేందుకు అవసరమైన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వీటిని మరికొద్ది రోజుల్లోనే ప్రారంభించనున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయిన తరువాత కూడా కలెక్టర్ కార్యాలయ అవరణలో మరో ఐదు ఎకరాల వరకు ఖాళీ స్థలం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాలనీలు కార్యాలయాలు నిర్మాణానికి తీసుకునే అవసరం ఉండదు. అదేవిధంగా డీఆర్‌డీఏ కార్యాలయ అవరణలో కూడా ఖాళీ స్థలం ఉంది. రానున్న ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న ప్రతిపక్షాలే ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడవచ్చని అధికార పార్టీకి చెందిన నాయకులు అంటున్నారు.

ఆందోళన చెందవద్దు..



వాంబే, రాజీవ్, ఇందిరమ్మ కాలనీలను ఖాళీ చేసి స్థలాలను స్వాధీనం చేసుకునే అవకాశం గానీ, అవసరం గానీ లేదు. ఆయా కాలనీల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నాం. కాలనీలను స్వాధీనం చేసుకుంటారని కొంతమంది అసత్య ప్రచారాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. ఈ కాలనీల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు.

చల్లా ఓబులేసు,
మున్సిపల్ కమిషనర్, శ్రీకాకుళం

ఆశవర్కర్లకు నియమాక పత్రాలు అందజేత



రణస్థలం: నియమాక పత్రాలు అందజేస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: ఆశ వర్కర్లుగా పలువురు ఎంపికయ్యారు. వీరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మైలపల్లి కామరాజు, చీకటి యర్రయ్య, ఉప్పాడ అప్పన్న, అల్లిపల్లి అప్పన్న ఉన్నారు.

వలంటీర్లకు..

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలో పలు గ్రామ సచివాలయాల్లో పని చేసేందుకు ఎంపికైన వలంటీర్లకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి నియామక పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ గురువులు వీరే..



డాక్టర్ అన్నా శామ్యూల్- ప్రిన్సిపాల్ (ఏపీ మోడల్ స్కూల్ జిసిగడాం)



పి.రామ్‌కుమార్ - హిందీ స్కూల్ అసిస్టెంట్(ఎంపీయూపీస్కూల్ బైరివానిపేట, గార



డి.సుబ్రహ్మణ్యం ఇంగ్లీష్ పీజీటీ (ఏపీమోడల్ స్కూల్, జీసిగడాం)



వసంత రాజారావు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎంపీయూపీస్కూల్ కళ్లేపల్లి, శ్రీకాకుళం



ఎం.లక్ష్మణరావు హెచ్ఎం (జెడ్పీహెచ్‌స్కూల్ కొత్తపేట)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా డీఈఓ ప్రకటించారు. వీరిని మంగళవారం జిల్లా కేంద్రంలో సత్కరించనున్నట్లు తెలిపారు.